క్లుప్తంగా

మహా కుంభమేళా పవిత్రమైనది



ఆర్మూర్ టౌన్: మహా కుంభమేళా ఎంతో పవిత్రమైనదని, ఇలాంటి కుంభమేళ 144 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో ఎమ్మెల్యే తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం పుణ్యస్నానం ఆచరించారు. ఇక్కడ ఏర్పాట్లు చాలా బాగున్నాయని అన్నారు.

వసతి గృహం తనిఖీ

రెంజల్: మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలను పరిశీలించారు. బాలికలకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఫిర్యాదుల పెట్టెకు తాళం వేయించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కళాశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫేర్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బీఎస్సీ న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు న్యూట్రిషన్ ఫుడ్ ఫేర్ నిర్వహించారు. కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ ఫాతిమా ఫిర్దోస్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తినే ఆహార పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నవీన్ యాదవ్, హెల్త్ సూపర్‌వైజర్ శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, రాజేందర్, రాకేశ్ గౌడ్, సుమలత, నవనీత, అర్చన, రజినీకాంత్, నిఖిత, పూజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసీపీకి వినతి



ఆర్మూర్‌టౌన్: భీమ్‌గల్ మండలం బడా భీమ్‌గల్‌లో దళితులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని దళిత సంఘాల నాయకులు ఆర్మూర్‌లో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ విగ్రహానికి అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవమానపర్చిన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్‌కు కమ్మర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం శుక్రవారం విన్నవించింది. సహకార సంఘం పరిధిలో నాలుగు గ్రామాలు ఉండగా సుమారు 2500 ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోందని తెలిపారు. రైతుల కోరిక మేరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అందుకు గాను మార్క్‌ఫెడ్ ద్వారా మంజూరు ఇప్పించాలని కోరారు. అనంతరం వినతి పత్రం అందజేశారు.

భక్తి మార్గంలో నడవాలి



పోతంగల్: ప్రజలు భక్తి మార్గంలో నడవాలని బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. పోతంగల్ మండలంలోని హంగర్గ బీసీ కాలనీలో శుక్రవారం అఖండ హరినామ సప్తహం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామకం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణానికి చెందిన జెస్సు అనిల్ క్షత్రియ సమాజ్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా నియామకమయ్యారు. శ్రీసోమవంశ సహస్రార్జున క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటీని హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు. ఈ కమిటీలో రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ విశ్వనాథ్, ప్రధానకార్యదర్శిగా విష్ణు, తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా అనిల్ నియామకయ్యారు. నియామకానికి సహకరించిన సమాజ్ సభ్యులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పట్టభద్రుల సమావేశం

- కేంద్ర మంత్రి రాక

బోధన్‌టౌన్: బోధన్ పట్టణానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం రానున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బోధన్‌లోని రమాకాంత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నియోజకవర్గ పట్టభద్రుల సమావేశానికి రానున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎంపీ ధర్మపురి అర్వింద్, పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్య హాజరవుతారని అన్నారు.

పేరుకే సంపద వనాలు!

- నగం కంటే ఎక్కువ మొక్కలు ఖాళీ
- నిర్వహణ లేక పిచ్చిమొక్కలతో నిండుతున్న పరిస్థితి



బస్సాపూర్ శివారులో ఏర్పాటు చేసిన సంపద వనం



సంపద వనంలో ప్రస్తుతం ఉన్న మొక్కలు

బాల్కొండ : గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలానికి ఒక సంపద వనాన్ని ఏర్పాటు చేశారు. వనాలను ఏర్పాటు చేసి ఏడాది గడిచినా మొక్కల పెంపకంపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దీంతో వనాల్లో నాటిన సగం మొక్కలు చచ్చిపోయాయి. వాటి స్థానాల్లో కొత్తవి నాటడం లేదు. దీంతో సంపద వనాలు మొక్కలు లేక వెల వెల బోతున్నాయి. బాల్కొండ మండలం బస్సాపూర్ శివారులో, మెండోరా మండలం పోచంపాడ్‌లో సంపద వనాలను ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ సరిగా లేక పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. బస్సాపూర్ శివారులో ఏర్పాటు చేసిన సంపద వనంలో పాతిక శాతం కూడ మొక్కలు లేవంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పండ్ల మొక్కలైన జామ, అల్లనేరేడు మొక్కలు నాటారు. వాటికి నీటి సరఫరా సక్రమంగా చేపట్టక పోవడంతో మొక్కలు చనిపోయాయి. ఉన్న వాటికి ప్రస్తుతం నీరందిస్తున్నారు.

సంపద సృష్టించేదెప్పుడో..!

సంపద వనాలు ఏర్పాటు చేసి ఏడాది గడిచినా మొక్కలు ఇప్పటికి సరైన ఎదుగుదల లేదు. వాటికి కాత కాసి పండ్లు కాసేదెప్పుడు.. సంపద సృష్టించేదెప్పుడు అన్నట్లుగా ఉంది. రూ. లక్షలు వెచ్చించి సంపద వనాలను ఏర్పాటు చేశారు. సంపద వనాల నిర్వహణ ఎవరు చేపట్టాలో ఇప్పటికీ స్పష్టత లేదు.

ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సంపద వనాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

మొక్కలు నాటిస్తాం

సంపద వనాల్లో చనిపోయిన మొక్కల స్థానాల్లో కొత్త మొక్కలను ఈ సీజన్‌లో నాటిస్తాం. వనాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వన సేవకుల ద్వారా మొక్కలకు నీరు అందిస్తాం.

–విజయ్‌భాస్కర్‌రెడ్డి,ఎంపీడీవో, బాల్కొండ

కాంగ్రెస్‌తోనే నిరుద్యోగులకు భరోసా



వేల్పూర్‌లో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి

వేల్పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు వచ్చాయని, భవిష్యత్తులో వేలాది ఉద్యోగాలు ఇవ్వబోతున్నందున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలిపించాలని డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన వేల్పూర్ మండల కేంద్రంలో సొసైటీ వద్ద విలేకరులతో మాట్లాడుతూజజ నిరుద్యోగులకు ఉపాధి కల్పన చేసిన ప్రభుత్వం, పేద విద్యార్థులకు అన్ని జిల్లాల్లో అత్యున్నత ప్రమాణాలతో కూడిన గురుకుల విద్యాలయాలను ప్రారంభించిందని అన్నారు. సమావేశంలో వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, నాయకులు చరణ్, భగవాన్‌దాస్, ఇంద్రాగౌడ్, మల్లారెడ్డి, నరేందర్, దామోదర్‌గౌడ్, మల్లేశ్, రమణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

నందిపేట్/ కమ్మర్‌పల్లి/ ఆర్మూర్‌టౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కోరారు. నందిపేట మండల కేంద్రంలో పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంద మహిపాల్, పెంట ఇంద్రుడు, మీసాల సుదర్శన్, ప్రశాంత్, వెంకటరెడ్డి, దశగౌడ్, దేవిదాస్‌గౌడ్, వైఎస్ గంగాధర్, ఫరీద్, తుక్కన్న, శివ, కొండూర్ సంజీవ్, గొజ్జి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు సుంకెట రవి, శ్రీను, రంజిత్, జగదీశ్, శేఖర్ పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విశ్రాంత ఉద్యోగులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పట్టణానికి చెందిన పట్వారి తులసి కుమార్ శుక్రవారం పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్యామల బాయి, ఉపాధ్యాయులు నరహరి, శ్రీనివాస్, వేణుగోపాల్, ఆనంద్, మోహన్, రాగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్‌లో ప్రత్యేక బలగాల కవాతు



బోధన్‌టౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రధాన వీధుల్లో కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎస్టీ కళాశాల వసతి గృహంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఉపయోగించే ఆయుధాల వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ హకీంపేట్ డిప్యూటీ కమాండెంట్ వీరేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పట్టభద్రులు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కవాతులో సీఐ వెంకట నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ తారాబాయి

రుద్రూర్: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ తారాబాయి సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీదేవి, ఎస్ సాయిలు, పుష్ప పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణదాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభాషతోనే మనుగడ



ఏర్గట్లలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



పద్య పఠనం చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మోర్తాడ్: మాతృభాషతోనే మనుగడ సాధ్యమని ఏర్గట్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కొమరగిరి కృష్ణచారి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ కవి మహేశ్‌బాబు రచించిన తెలుగు వాణి శతకాన్ని నలుగురు విద్యార్థులు పద్యాధారణ చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, కవితల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గంగాధర్, ప్రవీణ్‌శర్మ, ప్రసాద్, పవన్, విజయ్, శ్రీనివాస్, నరేశ్, రాజేందర్, గంగా మోహన్, ట్వింకిల్, సబిత, కోమలి పాల్గొన్నారు.

శతకధార పద్య పఠనం

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో శతక పద్య పఠనం నిర్వహించారు. విద్యార్థులు తెలుగువాణి శతకంలోని 108 నీతి పద్యాలను పాడారు. వీరిని ప్రముఖ కవి అశోక్ రాజు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలేయ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరానికి విశేష స్పందన



బోధన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాలేయ వ్యాధి సంబంధిత ఉచిత స్క్రీనింగ్ టెస్ట్ శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయురాలు గుర్రాల సరోజనమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మధుసూదన్, అద్దంకి ఉషాన్, ప్రకాశం, సాయిలు, సభ్యులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: మండల కేంద్రంలో చేపడుతున్న పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ పనులు కొంత కాలంగా నిలిచి పోవడంతో గత శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన 'నిలిచిన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం' కథనానికి అధికారులు స్పందించారు. ప్రస్తుతం గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పనులను త్వరగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.



పనులు చేస్తున్న కూలీలు

తిరస్కరణ బిల్లును ఆమోదించాలి

నవీపేట: వ్యవసాయ మార్కెట్ల ముసాయిదా బిల్లును తిరస్కరిస్తూ అన్ని రాష్ట్రాల్లోని అసెంబ్లీలు తీర్మానాన్ని ఆమోదించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. రైతు నిరసన యాత్రలో భాగంగా నవీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ఫ్రేమ్ వర్క్‌పై స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు భూమన్న, శ్రీనివాస్, దేవేందర్‌సింగ్, ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని మార్కెట్ యార్డు నుంచి రైతుల నిరసన యాత్రను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో పల్లపు వెంకటేశ్, భూమన్న, సిర్ప లింగం, గణేశ్, సాయిలు, నర్సింగ్, ఎర్రన్న, కుల్దీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటల పరిశీలన



విద్యార్థులకు పంటలపై వివరిస్తున్న పాపారావు

ఎడపల్లి: బోధన్ మండల కేంద్రంలోని అమ్దాపూర్‌లో ఉన్న పీఎంశ్రీ(ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు సేంద్రియ పంటలను శుక్రవారం పరిశీలించారు. గ్రీన్ స్కూల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మండలంలోని జైతాపూర్ ఆదర్శ రైతు కరుటూరి పాపారావు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు పాపారావు ప్రకృతి వ్యవసాయం, సంప్రదాయపంటలతో ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు. నేల సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యకుమార్, టీచర్లు అరుణ, రామ్, పద్మ, సంధ్య, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా సేవాలాల్ జయంతి



మాక్లూర్: మండలంలోని సట్లాపూర్ తండాలో సేవాలాల్ జయంతిని మండల గిరిజన సంఘం అధ్యక్షుడు దినేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో టి శ్రీనివాస్, సుప్రియ, గోవూరు ఒడ్డెన్న, లతాపీర్‌సింగ్, అంబు నాయక్, సురేశ్‌నాయక్, డి రమేశ్, నారాయణ, ప్రేమ్ పాల్గొన్నారు.

ముగిసిన అఖండ హరినామ సప్తహం



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహం శుక్రవారం ముగిసింది. వారం రోజుల పాటు ప్రతిరోజు సంకీర్తనలు కొనసాగాయి. శ్రీ అన్ను మహరాజ్ భక్తులకు ప్రవచనాలు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అనిల్ పటేల్, ఆనంద్, మోహన్ సెట్, సంతోష్ కుమార్, శ్రీధర్, నగేశ్, దొండి బా మహరాజ్, కమ్మరి పెద్ద గంగాధర్, శ్యాంసుందర్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో చండీయాగం



బాల్కొండ: మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా చండీయాగం నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	ది డెవిల్స్ ఛైర్(తెలుగు)-10.40, రామం రాఘవం(తెలుగు)-1.55, జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-4.30, 7.20, 10.10
స్క్రీన్-2	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20, బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-10.10, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.00, ఛావా(హిందీ)-4.10, బాపు(తెలుగు)-7.30, తండేల్(తెలుగు)-10.05
స్క్రీన్-4	బాపు(తెలుగు)-10.30, తండేల్ (తెలుగు)-1.05, సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-4.10, ఛావా (తెలుగు) - 7.10, 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్-4.30, 10.20
స్క్రీన్-2	ఛావా(హిందీ)-11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 7.20, 10.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా -4.30
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ)-1.20 తండేల్(తెలుగు)-4.40, 10.20 బాపు(తెలుగు)-7.45
స్క్రీన్-4	ది డెవిల్స్ ఛైర్(తెలుగు)-11.30 రామం రాఘవం(తెలుగు)-1.45 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా-10.40

లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-11.15, 6.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-2.15, 9.15
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,700	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,710		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

సంక్షిప్తం

ఎల్వోసీ అందజేత

మోర్తాడ్: భీమ్‌గల్ పట్టణానికి చెందిన ప్రేమల అనే మహిళకు మోకాలి నొప్పి ఏర్పడగా ఆపరేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25లక్షల ఎల్వోసీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. శుక్రవారం ఎల్వోసీని బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు అందించారు. ఎల్వోసీ మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించాలి

బోధన్‌టౌన్: బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించాలని పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. శుక్రవారం పట్టణ పీఎస్‌లో సాధన సంస్థ ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాధన సంస్థ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం అందజేత

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లో రాజ రాజేశ్వర ఆలయ ప్రాంగణంలో పునఃనిర్మిస్తున్న కోనేరు నిర్మాణానికి పెర్కిట్‌కు చెందిన మునిపల్లి శివ రూ. 21,116 నగదును వీడీసీ ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు. గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

రెంజల్: పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో పట్టుకుని బాధితునికి శుక్రవారం అందించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన జాదవ్ రవి నెల రోజుల క్రితం ఫోన్‌ను పోగొట్టుకోవడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేశాడని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆపరేటర్ గణేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

మాక్లూర్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీడీవో లక్ష్మారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఎంపీడీవో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోజువారి రోగుల సంఖ్య, మందుల కొరత వివరాలను వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీవో టి శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

మైక్‌సెట్ వితరణ

వేల్పూర్: మండలంలోని పడగల్ హైస్కూల్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో శుక్రవారం మైక్‌సెట్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, సభ్యులు తిరుపతి, శ్రీధర్, విజయానంద్, హెచ్‌ఎం రాంచందర్, జలంధర్, గ్రామస్తులు సురేశ్, వసంత్‌రావు, పుణ్యరాజ్, దయాశీల్, దశరథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎత్తొండలో రక్తదాన శిబిరం

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో జిల్లా రెడ్‌క్రాస్ సహకారంతో ఛత్రపతి శివాజీ నవసేన యూత్ సభ్యులు శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గస భ్యుడు హన్మంత్‌రావు, వెంకటేశం, శ్యామ్, జగదీశ్, కార్తీక్, శివశంకర్ పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆరోగ్యం మెరుగు

ఆర్మూర్‌టౌన్: ప్రతిరోజు యోగాసనాలు చేస్తే ఆరోగ్యం బాగుంటుందని ఆదియోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్ అధ్యక్షుడు డి గంగాధర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో యోగ ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. యోగాతో నిద్రలేమి, ఒత్తిడి వంటి సమస్యలు దూరమవుతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ చంద్రిక, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.